# ప్రైవేటు మేష్టారు

**కె. పద్మజ**

"రాత్రి రావటానికి వీలుపడలేదు కోపగించకేం "హేమా!" అన్నాడు బట్టలువిడచి వంకెకు తగుల్చుతూ ప్రైవేటు మేష్టారు ప్రకాశం. హేమాంగి మాట్లాడకుండా వంటింటివైపు నడిచింది.

"బట్టలకొట్టుకి ఇందూని తీసుకు వెళ్ళవలసివచ్చిందిలే. పొద్దుపోవటంచేత అక్కడే భోంచేసి పడుకోమన్నారు." చెప్పుకుపోతున్నాడు మేష్టారు.

"ఎంతయింది బట్టలకి బిల్లు." అంది హేమాంగి అంటీ అంటనట్టుగా.

"రెండువందల యాభై రూపాయలు అయింది. నిజంగా హేమా! మన అదృష్టంకొద్దీ దొరికింది ఈ ప్రైవేటు. ఈ కష్టకాలంలో దైవమే చూపాడేమో. లేకపోతే 40 రూపాయలు ఎవరిస్తారు? ఒక ప్రైవేటుకి వాళ్ళపుణ్యమా అని ఏదో ఒకలా గడచిపోతోంది." అన్నాడు భోంచేస్తూ ప్రకాశం మేష్టారు.

"మళ్ళీ ఎప్పుడొస్తానో ఇంటికి బహుశా పొద్దుపోతుందేమో నువ్వు భోంచేసెయ్యి తలుపేసుకో నే వెడుతున్నా." అని వెళ్ళిపోయాడు.

ఆ వెంటనే పొరుగింటి పద్మావతీ, సూరమ్మా తలుపుతోసుకు లోపలకి వచ్చారు. "కూర్చోండక్కా" అంది హేమాంగిని మర్యాదకి చాప చూపించి.

"నిన్న రాత్రి మీ ఆయన రానేలేదటమ్మా! మే మనుకుంటూనే ఉన్నాం ఒక్కదానివి ఎల్లా ఉన్నావోకాని ఇంతకీ ఎక్కడకువెళ్ళాడు మీ ఆయన?" అని ప్రారంభించింది, సూరమ్మ.

"ఆమెగారిని బజారుకి తీసువెళ్ళవలసి వచ్చిందట. ప్రొద్దుపోయిందని రాలేదట. పైగా వాళ్ళు చాలా బలవంతం చేశారట," అంది మామూలుగానే.

సూరమ్మా, పద్మావతీ ఒకరిమొగం ఒకరు చూచుకున్నారు వింతగా.

"అమ్మాయ్! నువ్వు సత్తెకాలమ్మనిషివి సుమీ, నిన్ను చూస్తే చెప్పొద్దూ, నాకు జాలేస్తోంది. ఏమే పద్మా" అని పద్మావతి కేసి చూసింది.

"కాదుటమ్మా! మాయదారి కాలమొచ్చింది తల్లినైనా బిడ్డనైనా నమ్మేందుకు లేదమ్మా ఈ కాలంలో, అంతా మోసం. చెప్పేదొకటి చేసేదొకటి." అంది పద్మావతి గుంభనగా.

"ఒకళ్ళ గొడవ మాకెందుకుగాని కొంచెం జాగ్రత్తగా మసులుకో అమ్మాయ్. మొగ పురుసుని అసలే నమ్మమనిలేదు. ఆడదాని మెత్తతనాన్నిపట్టి మరీ ఆడిస్తారు. జాగ్రత్త మంచిది. వెళ్ళొస్తాము" అంది సూరమ్మ.

*　　　*　　　*

"హేమా! నిన్నటినుంచి ఇందూకి ఒకటే జ్వరం, పలువరింతలు. చందమామలాంటి మొగం ఎపిల్‌పండులా కందిపోయింది. ఆ కళ్ళ ఎరుపు ఎంత జ్వర తీవ్రతని చూపించిందనీ! నువ్వుచూస్తే నిజంగా బెదిరిపోదువు సుమీ. ఆ జ్వరంలో కూడా "మేష్టారూ వెళ్ళకండి" అన్నమాటే, ఏంచెయ్యను చెప్పు. నిన్నకూడా ఉండిపోవలసి వచ్చింది. ప్రొద్దుటి నుంచి కొంచెం నయంలా కనబడుతోంది. సల్లే స్నానానికి నీళ్ళు తోడెయ్యి." అన్నారు మేష్టారు.

"చిన్నపుడే తండ్రి పోయాడు. అతి గారాబం. ఆ ఇంట్లో ఆమె మాటకి తిరుగులేదు. పైగా వాళ్ళమ్మగారికికూడా నామీదనే గట్టినమ్మకం. నాతోనే పిల్లని పంపుతారు ఎక్కడికైనా. ఎంతడబ్బైనా నాచేతే తెప్పిస్తారు విలవైన వస్తువులు" అన్నారు ప్రకాశం మేష్టారు భోంచేస్తూ.

"చాలాసేపయింది నేనువచ్చి ఇందూ నన్నెన్నిసార్లు పిలిచిందో? వెడతాను. హేమా"అని వెళ్ళిపోయాడు కాస్సేపయాక.

*　　　*　　　*

"బాగానేఉంది వరస. చెప్పేవాళ్ళు లేక చెడిపోయారని ఏమిటే రభస? రంభలాటి భార్యని ఇంట్లోపెట్టుకుని దానిల్లు వదలటం లేదేమిటమ్మా. అమ్మాయ్! నువ్వు నమ్ము నమ్మకపో. నిన్ను చూస్తోంటే నాకడుపు చెరువయిపోతోంది. ఏం చెయ్యను" అని పైట చెంగుతో కళ్ళు అద్దుకొంది పక్కింటి సూరమ్మ.

హేమాంగినికి ఏమీ తోచటంలేదు. ఆయనేమో సరిగా ఇంటికిరాడు. వీళ్ళేమో తమ కుటుంబాన్నిగురించి ఘోరంగాచెప్పుకుంటున్నారు. చివరకి మతిపోయేలాఉంది. ఒకరోజునేమో ఇందూని సినిమాకి తీసుకువెళ్ళానంటాడు ఒక రోజునేమో బంగారు దుకాణానికి, ఇంకో రోజున బట్టలకొట్టుకి, వేరొకరోజున షికారు, తరువాత రోజున జ్వరం.

"ఏమిటీగోల, ఛస్, నేను పడలేను సూరమ్మ చెప్పినట్లు మావాళ్ళింటికి వెళ్ళిపోతే అనుకునేదాకా వచ్చింది.

ఇంతలో మాష్టారువచ్చి "హేమా మంచిమాట. వచ్చే విజయదశమి పండుగకి ఒక నెల జీతం ఇచ్చారు. నీకేం కావాలో చెప్పు" అన్నాడు. అయినప్పటికీ తన ఉద్దేశం మార్చుకోదలచలేదు హేమ. "రేపు మావాళ్ళింటికి వెళ్ళిపోతాను" అంది ముక్తసరిగా.

"పోనీ, వెళ్ళు. నీకు చూడాలనిఉందేమో మీ వాళ్ళని. ఈ డబ్బు తీసుకెళ్ళి నీ ఇష్టమైనవి అక్కడే కొనుక్కో" అన్నాడు. "మీరో?" అంది హేమ.

"నేనెల్లా వస్తాను హేమా? దొరక్క దొరికిన నౌఖరీవదిలి" అన్నాడు.

"ఓహో! నేవెళ్ళిపోతే తన్ని అసలే అడిగే వాళ్ళుండరని అనుకుంటున్నారు కాబోలు. నేనిప్పుడే చెప్పేస్తాను. వెళ్ళననీ అనుకుంది తనలో హేమాంగి. కాని అప్పటికి ఊరుకుంది.

"వెడతానంటే వెళ్ళమన్నాడేం? నే చెప్పలేదటమ్మా పద్మావతీ! అలాగే అంటాడని తనకి మరీనచుం" అంది సూరమ్మ పద్మావతితో.

"నేను ఆమాటే అనుకున్నానక్కా, అందుకోసమే, వెళ్ళనని చెప్పేస్తాను" అంది హేమాంగి.

"మాడమ్మా! హేమా, నీకేం ఫరవాలేదు నేచెప్పినట్లు చెయ్యి. అంతా చక్కబడుతుంది. పంపింటిసంసారం పాడవుతుంటే మాస్తూ ఊరుకుంటామా? ఆ జాణని ఎల్లాగేనా ఇంటికి రప్పించు బాగా బుద్ధిచెబుతాను" అంది సూరమ్మ.

## ఆవుపాలు మంచివికావా

గంజి, పప్పునీళ్ళు ఐతే ఖర్చుబాధ లేదు. తల్లి బలమయిన ఆహారం తీసుకుంటే తల్లికీ, పిల్లకీ కూడా మంచిది. ఇవన్నీ నా అనుభవాలే.

పై చెప్పిన ఆహారం తీసుకోడం వలన నా మూడో సంతానానికి పోతపాల బాధ లేదిప్పుడు.

కాని పాలు ఎక్కువ అవుతాయనే మందు

"అవును మాబాగా అన్నావమ్మ సూరం పిన్నీ. ఈ దెబ్బతో ఆ గీరమిటో వదిలిపోతుం దా ఇందుమతి గారికి. అస్తమానం మేం నీమాటే అనుకుంటూవుంటా మమ్మాయ్! చిలకా గోరింకల్లా ఉండేజంట ఇలా అయిపోయిందికదా అని, పిన్నీ ఉన్నమాట చెప్పొద్దూ ఆటక్కులాడి మందేమైనా పెట్టి మలుపుకుందేమో తనవేపుకు అనిపిస్తూంది నాకు."

అని తన సందేహాన్ని వెలిబుచ్చింది పద్మావతి.

"నామతి మండా నాకావూహ పోనేలేదు. అది నిజమే అయిఉంటుంది. ప్రపంచంలో ఎన్ని వినటంలేదూ, లేకపోతే ఇంతచేటు ఇదా?" అని సూరమ్మ ఖాయం చేసింది. హేమ ముఖం వెలవెలబోయింది. కళ్లలోనీళ్లు నిండాయి......

*   *   *

మరునాడు సూరమ్మ "ఏమమ్మాయ్! చెప్పావా తీసుకురమ్మని"! అంది.

"చెప్పానండి ఆమెకూడా నన్ను చూడాలనంటున్నదట. సాయంకాలం నాలుగు గంటలకు టప్పక తీసుకువస్తానని చెప్పారు" అంది హేమాంగిని. సూరమ్మ, పద్మావతి కలిసి ఆ అమ్మాయి వచ్చాక ఏవిధంగా అవమానపర్చాలో ఎల్లాబుద్ధి చెప్పాలో ఆలోచించుకుని రెడీగా ఉన్నారు. హేమాంగినికి కూడా ఎలానడచుకోవాలో తెలియ చెప్పారు. సాయంకాలం నాలుగయింది. వీధిలో గుర్రంబండి ఆగింది సూరమ్మ,పద్మావతి సావిడిలోంచి తొంగిచూశారు. ముందు మేష్టారు దిగారు. ఆవెనుక ఒక అయిదారేళ్లపిల్లని బండిలోనుంచి దింపారు మేష్టారు. పిల్ల చాలా ముద్దుగా ఉంది. నవ్వుతోంది. బుగ్గలు సొట్టలు పడుతున్నాయి. పట్టు పరికిణీ కుచ్చెళ్లు చిన్నారిపాదాలపై నాట్యం చేస్తున్నాయి. నడుస్తుంటే ప్రక్కకు తిరిగి "ఇదేనా మీ ఇల్లు మేష్టారూ అంది చిలుకలా పలుకుతూ.

"అవునమ్మ ఇందూ," అన్నారు మాస్టారు వీరిరాకకోసం ఎదురుజూస్తూ లోపల ఉన్న ముగ్గురూ అజంతా చిత్రాల్లా గోడకు అంటుకు పోయారు. ★



కుసుమిత శాఖ

ఫోటో: ఎ. వి. రామమూర్తి—మాయవరం.

లకుమాత్రం మోసపోకండి. బోల్డుడబ్బు వంసుగ పెట్టి సీసాకొని పుచ్చుకున్నాను మందు. ఉన్న పాలుకూడా పోయాయి. ఇది కూడా నా అనుభవమే. 2 ఏళ్లక్రిందట జరిగింది. అందుచేత నే చెప్పిన ప్రకారం తల్లి పాలు వృద్ధిఅవడానికి ప్రయత్నించండి. లేదా డబ్బాపాలు నియమబద్ధంగా పట్టి, పళ్లరసంకూడా ఇయ్యండి.

పంచదార డాక్టరు సలహా ప్రకారము వాడండి.

కొందరు పిల్లలకి చక్కెర పడుతుంది అందరి ఆరోగ్యానికి మంచిదికాదు.

ఇంకోసంగతి. 6 నెలలు వచ్చేక ఉక్కిరి వంటి పదార్థం పెడితే మంచిది. 6వ నెలని తినడం చేతకాకపోతే, 8వ నెలని మొదలు పెట్టవచ్చు.

ఉక్కిరి చేసేవిధం : కొంచెం బియ్యం, కొంచెం, జీలకఱ్ఱ మెత్తగా నూరుకోవాలి. ఇది పల్చగా ఉండాలి చిన్నగిన్ని కుంపటి మీద పెట్టి నెయ్యివేసి కరిగాక ఈ నూరిన పదార్థాన్ని పోసి కొంచెం బెల్లంవేసికలియ పెట్టాలి. ముద్దలా అయినతరువాత దింపెయ్యాలి. అన్నం అలవాటుఅయ్యేవరకూ ఇదిపెడితే మంచిది. ఆరోగ్యంగాను ఉంటుంది. తేలికగా జీర్ణంఅవుతుంది. ★